# మూసీకి వరద




**కేతేపల్లి, -నవభూమి:** జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద జలాశయంగా ఉన్న మూసీ నాలుగేళ్ల నుంచి వానాకాలం పంటల సాగుకు నీటిని అందిస్తూ కొత్తరికార్డును నెలకొల్పింది.పూర్తిగా వర్షాధారంపైనే ఆధారపడి నిండే మూసీ ప్రాజెక్టు వానాకాలంలో కురిసే వర్షాలకు నిండి యాసంగి సీజన్‌లో సాగయ్యే ఆరుతడి పంటలకు నీటిని అందించడం ఆనవాయితీ. కానీ..గడిచిన నాలుగేళ్ల నుంచి ఆ చరిత్రను 'మూసీ' తిరగరాసింది. క్రమం తప్పకుండా రెండు సీజన్ల పంటల సాగుకు నీటిని అందిస్తూ ఆయకట్టు భూములకు జీవనదిగా మారింది.1995- 2020 మధ్యకాలంలో మూసీకి నీరు చేరలేదు. రెండున్నర దశాబ్దాల తర్వాత 2021 నుంచి వానకాలం ప్రారంభంలోనే మూసీ నిండుతోంది. ఈ ఏడాది యాసంగి వరిపొలాలకు సాగునీరు అందించి కాలువలకు నీటి విడుదల నిలిపివేసినప్పటి నుంచి.. మూసీ ఎగువప్రాంతాలైన హైదరాబాద్ నగరంతో పాటు, మేడ్చల్- మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి నిరంతరం వాగులు, వంకలద్వారా వరదనీరు వచ్చి చేరింది. దీంతో మండువేసవిలో మూసీ ప్రాజెక్టు జలాశయం నీటిమట్టం రోజురోజుకు పెరుగుతూ నిండుకుండలా మారింది. వానాకాలం ప్రారంభంలో రిజర్వాయర్ నిండటంతో పంటలసాగుకు నీరందుతోంది.గరిష్ఠానికి గతంలో ఇలా..మూసీ చరిత్రలో రెండున్నర దశాబ్దాల తర్వాత వానాకాలంలో పూర్తిగా నిండి ఆయకట్టుకు సాగునీరు అందించడం ఇది నాలుగోసారి. గత ఏడాది (2023) రిజర్వాయర్ పూర్తిగా నిండటంతో జూన్ ఐదో తేదీన గేట్లు ఎత్తారు. 2022లో జూన్ 28న, 2021లో జులై



13న గేట్లు తెరిచారు. 2021, 2022 సంవత్సరాలలో వర్షాలు విపరీతంగా కురిశాయి. ఈ ఏడాది వానాకాలంలో గరిష్ఠానికి చేరువలో ఉండగానే ఎలాగైనా నిండుతుందని.. కుడి, ఎడమ కాలువల పరిధిలోని ఆయకట్టు భూముల సాగుకు జులై 25న నీటిని విడుదల చేశారు. జలాశయం పూర్తిగా నిండటంతో ఆగస్టు 21న గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలారు.ఉమ్మడి జిల్లాలో 33 వేల ఎకరాల్లో సాగు..ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాలువల పరిధిలో 33వేల ఎకరాల్లో వరి పంట సాగవుతుంది. నల్గొండ జిల్లాలోని కుడి కాలువ పరిధిలోని కేతేపల్లి, మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాల్లోని 42 గ్రామాల్లో ఆయకట్టు భూములు విస్తరించి ఉన్నాయి.ఎగువ వర్షాలతో..ఉదయ్‌కుమార్, ఏఈ మూసీ ఎగువప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వేసవి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు నిరవధికంగా వరదనీరు వచ్చింది. హైదరాబాద్ శివార్లలోని చెరువు, కుంటల నుంచి వేసవిలో కూడా నీరు జాలురూపంలో రావడంతో ప్రాజెక్టు నిండింది.







నవభూమి
నల్లగొండ
అనుబంధం
14 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:9
www.epaper.navabhoomi.in

## టిపిఎమ్మార్పిస్ విజయోత్సవ సభను

# విజయవంతం చేయండి

◆ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్13 (నవభూమి)** లిటిఏమ్మార్పిస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగలి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహ వద్ద నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో జరిగే టి ఏమ్మార్పిస్ విజయోత్సవ సభను జయప్రదం చేయాలంటూ లిటిఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేంద్ర మాదిగలి ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ గత 30 సంవత్సరాలు గా మాదిగలు మాదిగ ఉపకులాలు ఏబిసిడి వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడుతూ రోడ్డుమీదికి వచ్చి అనేక ధర్నాలు రాస్తారోకోలు చేసి ఢిల్లీలో జంతర్వంతర్ వద్ద టి ఏమ్మార్పిస్ వ్యవస్థాపకులు ఇటుక రాజు మాదిగ నాయకత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేసి మా లక్ష్యాన్ని సాధించుకున్నాం, సుప్రీంకోర్టు ఆరుగురు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన వెంటనే ఎస్సీ వర్గీకరణ కొరకు మద్దతు తెలిపిన సీఎం ఎనముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో జరిగే విజయోత్సవ సభనుమాదిగలు,మాదిగ ఊపకులాలవారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమాన్ని . ఈ కార్యక్రమం లో టిఏమ్మార్పిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాష పంగు సత్యం మాదిగ , జిల్లా ఉపాధ్యక్షులు పాత కోట్ల రమేష్ మాదిగ, జిల్లా నాయకులు ములకలపల్లి కాటయ్యమాదిగ ,ఒగ్గు వెంకన్నమాదిగ , యడవెల్లి నాగేందర్ మాదిగ ,పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు నకరికంటి రాంబాబు మాదిగ , బొల్లె దాస్ మాదిగ , బాషాపంగు రవి మాదిగ, కంచెనపల్లి రవి,తంతేనపల్లి రవి, ఇంజమూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం.. సమస్యలకు నిలయం



## గర్భిణీలు ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్










**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 13:-** గర్భిణీలు ఆరోగ్యంకై పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడీఎస్ ప్రాజెక్ట్ సీతారాంపురం సెక్టార్ పరిధిలో వాసవి భవన్ లో పోషణ మాసం సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా హెల్త్ చెక్ అప్ చేయించుకుని ఆరోగ్యకర శిశువును జన్మనివ్వాలని ఆయన కోరారు. సీడీపీఓ ఆర్.మమత మాట్లాడుతూ గర్భిణీ లు తగిన పౌష్టిహారం తీసుకోవాలని, బిడ్డ కడుపులో పడినప్పటి నుండి 2 సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన 1,000 రోజుల సంరక్షణ ను వివరించారు. అనంతరం 15 మంది గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 42 వ వార్డ్ కౌన్సిలర్ సత్యవేణి శ్రీనివాస్, సూపర్వైజ ర్లు సిహెచ్.పద్మ, లీలాకుమారి, సుశీల, నజీమా బేగం, ఎస్.రాధిక, ఆర్.వాణి, హేమాదేవి. బిసి కవిత,4.సీతారాంపురం సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ విజయ, నజీమా, గౌస్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలం..

# సమస్యలకు నిలయం

**భువనగిరి -నవభూమి:** జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు పరిసరాల పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్నాయి. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు, పరిసర ప్రాంతాల ప్రజలు పారవేస్తున్న వ్యర్థాలతో ఆ ఖాళీ స్థలాలు చిట్టడవిని తలపిస్తున్నాయి. అంతేకాక ఆ చిట్టడవులు పాములు తదితర విష కీటకాలకు స్థావరాలుగా మారుతుండటంతో పాటు అంటువ్యాధులకు కారణమయ్యే దోమలు, పందులు తదితర జంతువుల నివాసాలకు అడ్డాగా మారుతున్నాయి. ఈ తరహా ఖాళీ స్థలాలు భువనగిరి పట్టణ వాసులకు పెను సమస్యగా మారాయి. పాత బస్తీలతోపాటు అభివృద్ధి చెందుతున్న కాలనీలు, పట్టణ శివారు ప్రాంతాలతో సహా పట్టణమంతటా ఖాళీ స్థలాలు సమస్యలకు నెలవుగా మారుతున్నాయి. రికార్డుల ప్రకారం పట్టణంలో 15002 ఇళ్లు, భవనాలు ఉండగా 11200 ఖాళీ స్థలాలు ఉన్నాయి. అయితే వీటిలో పట్టణ పరిధిలోని వెంచర్లలో ప్రజలు కొనుగోలు చేసిన ప్లాట్లే అధికంగా ఉండగా జనావాసాల మధ్య మాత్రం సుమారు 2000 వరకు ఖాళీ స్థలాలు ఉంటాయని పలువురు అంటున్నారు. భయపెడుతున్న ఖాళీ స్థలాలు పలుకారణాలతో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు పెరుగుతున్నాయి. పాత బస్తీల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లు కూలిపోవడం లేదా యజమానులు, మునిసిపల్ సిబ్బంది కూల్చివేతలతో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న కాలనీలు, శివారు ప్రాంతాల్లో అవసరం, ఆసక్తి ఉన్నవారు మాత్రమే ఇళ్లను నిర్మించుకుంటుండగా మిగతా ప్లాట్లు ఖాళీగా ఉంటున్నాయి. అదే సమయంలో నూతన కాలనీల్లో మునిసిపాలిటీ మురికి



కాల్వలను నిర్మించక పోతుండటంతో గృహ యజమానులు తమ ఇళ్లలో ఉత్పత్తి అవుతున్న మురికి నీటిని, చెత్తను ఖాళీ స్థలాలల్లోకి మళ్లిస్తున్నారు. దీంతో ఆ స్థలాలన్నీ మురికి కూపాలుగా మారుతున్నాయి. దుర్ఘంధం, దోమల స్వైర విహారంతో ప్రజలు అంటువ్యాధులకు గురవుతున్నారు. అలాగే పాముల వ్యాప్తికి కారణమతున్నాయి. దీంతో ఖాళీ స్థలాలతో ఎదురౌతున్న ఇబ్బందులను మునిసిపల్ యంత్రాంగం పరిష్కరించాలని ప్రజలు అంటున్నారు. కాగా ఖాళీ స్థలాలకు విధించిన వెకెట్ ల్యాండ్ టాక్స్ (వీఎల్‌టీ) రూపకంలో మునిసిపాల్టీకి రూ. 3.2 కోట్ల ఆదాయం రావలసి ఉంది.ఇళ్లలోకి పాములు వస్తున్నాయి మా ఇంటి పక్కన మూడు ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఆ స్థలాల్లో శిథిలమైన ఇళ్లతో పాటు పెరిగిన పిచ్చి మొక్కలతో నిండి పాములకు స్థావరంగా మారాయి. దీంతో పరిసర ప్రాంతాల్లోని ఇళ్లలోకి తరచూ పాములు వస్తున్నాయి. వర్షం కురిస్తే పాముల సంచారం పెరగడంతో పాటు దుర్గంధం వ్యాపిస్తోంది. మా ఇంటిలోకి కూడా పలుమార్లు పాములు వచ్చాయి. దీంతో భయపడుతూ ఉండాల్సిన పరిస్థితి. అధికారులు ఖాళీ స్థలాలతో ఉత్పన్నమౌతున్న సమస్యలను పరిష్కరించాలి.కొండ ఉమారాణి, పోచమ్మవాడ, భువనగిరి యజమానులకు నోటీసులు ఇస్తాం ఖాళీ స్థలాలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. ఇందుకోసం పట్టణంలోని ఖాళీ స్థలాలలను శుభ్రం చేయాలని యజమానులకు సూచిస్తాం. మొదటి దశలో జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి నోటీసులు ఇస్తాం. స్పందించకుంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం. అదే సమయంలో పరిసర ప్రాంతాల ప్రజలు ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను ఖాళీ స్థలాల్లో వేయొద్దు. మురుగు నీటిని పారించవద్దు. పట్టణ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వీఎల్‌టీ వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం.

# ఏ ఇంట చూసినా.. ఒళ్లు మంటే

**కోదాడ, -నవభూమి:** కోదాడ నియోజకవర్గంలోని మునగాల, తాడువాయి గ్రామాల్లో సుమారు 100కు పైగా డెంగీ కేసులు నమోదయ్యాయి. అధికారులు మాత్రం జిల్లా వ్యాప్తంగా 400 కేసులు అని చెప్పడం గమనార్హం.మునగాల మండల కేంద్రంతో పాటు, నడిగూడెం మండలం తెల్లబెల్లి, అనంతగిరి మండల కేంద్రంతో పాటు వాయిలసింగారం, వెంకట్రామపురం, చిలుకూరు, హుజూర్‌నగర్, మఠంపల్లి, తదితర మండలాల్లో గత నెల రోజులుగా విష జ్వరాలు వస్తున్నాయి.ఏ ఇంట చూసినా జ్వర పీడితులే ఉంటున్నారు. సాధారణ జ్వరమైతే కొద్ది రోజులకే తగ్గిపోతుంది. కానీ గతంలో ఎన్నడూ లేనంతగా డెంగీ జ్వరం పంజా విసురుతోంది. ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు డెంగీ బాధితులు ఉంటున్నారు.సూర్యాపేట జిల్లాలో ఆగస్టు నెలలో సుమారు 400 డెంగీ కేసులు నమోదయ్యాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్త పరీక్షలు చేసుకొని నిర్ధారణ అయిన వారిని మాత్రమే డెంగీ కేసులుగా పరిగణించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో డెంగీ బాధితులు చికిత్స పొందుతుంటే వారు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలి. కానీ క్షేత్రస్థాయిలో అలా జరగట్లేదు.గ్రామానికో పల్లె దవాఖానా ఉంది. కానీ విష జ్వరాల వేళ ఇవి ఉత్స విగ్రహాలుగా మిగిలిపోతున్నాయి. సిబ్బంది, మందుల కొరత ఉండటం, వైద్యంపై ప్రజలకు నమ్మకం లేకపోవడంతో గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు.రక్త పరీక్ష చేయాలంటే ఐదు నిమిషాల సమయం పట్టదు. కానీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్త పరీక్ష ఫలితాల కోసం రెండు రోజులు వేచి చూడాల్సిన దుస్థితి. జిల్లాలోని పీహెచ్‌సీ, సామాజిక వైద్యశాలల్లోని రక్త నమూనాలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని టీ హబ్‌కు పంపిస్తారు. ఆ ఫలితాల వివరాలు మరుసటి రోజు మధ్యాహ్నానికి చెబుతున్నారు.రోజుకు రెండు కేసులు నమోదు నజియా, విష జ్వరాల ప్రోగ్రామ్ జిల్లా అధికారి ఆగస్టు నెలలో రోజుకు మూడు డెంగీ కేసులు నమోదవ్వగా, ఇప్పుడు రెండు కేసులు నమోదవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు రోజూ 200 రక్త పరీక్ష నమూనాలు వస్తున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న డెంగీ బాధితుల వివరాలను నిర్వాహకులు ప్రభుత్వానికి తెలియజేస్తేనే డెంగీ కేసులు ఎన్ని నమోదు అవుతున్నాయో తెలుస్తోంది.



## తినుబండారాల వీధివ్యాపారులు పరిశుభ్రత పాటిస్తే ఆదరణ

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్

### దేశ జీడీపిలో వీధి వ్యాపారులదే 70శాతం వృద్ధి

### మెప్మా పిడీ కరుణాకర్







**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 13:–** తినుబండారాల వీధి వ్యాపారులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వినియోగదారులు పెరుగుతారని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రక్షిత ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఫాస్ట్ ఫుడ్, ఇడ్లి గరం బండ్ల, జిలేబి, టిఫిన్, టీ స్టాల్స్ నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు ప్రజల ముందే ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుంటారని, రుచిగా ఉంటాయని అందుకే ప్రజలు అత్యధికంగా రోడ్డు వెంట చిరుతిండి తింటారని ఆయన తెలిపారు. అన్ని బాగున్నాయని లైసెన్సు లేకుండా వ్యాపారం చెయడం తగదని లైసెన్సు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. శిక్షణ పొంది మరింత నాణ్యతతో కూడిన ఆహారాన్ని ప్రజలకు అందించాలని కోరారు. వీధి వ్యాపారులు తమ వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు రూ 10 వేల నుండి లక్ష వరకూ6 ఋణ సౌకర్యం కల్పిస్తామని ఆయన చెప్పారు. చెత్తా చెదారం మున్సిపల్ చెత్తా వాహనాల్లో వేయాలని ఆయన కోరారు. దేశ జిడిపిలో 70 శాతం వృద్ధిరేటు వీధి వ్యాపారుల వ్యపారంతేనే ఉందని పట్టణ పేదరిక నిర్మూలన (మెప్మా)ప్రాజెక్టు డైరెక్టర్ కరుణాకర్ ఆన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మెప్మా టీఎంసి పి.బక్కయ్య, ఎన్ఎవిస్వి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రంగా, హైదరాబాద్ అధ్యక్షుడు డీ.వేణు, టీం సూపర్ వైజర్ ప్రసన్న, భరణి లు పాల్గొన్నారు. కౌన్సిలర్లు ఎండీ ఖాదర్ సాదేఖ, చిలుకూరి రమాదేవి శ్యాం, అమృతం దుర్గా సత్యంలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండలం 46 పంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా, వార్డుల విభజన

### ఎంపీడిఓ శర్మ

**మిర్యాలగూడ –నవభూమి:** మిర్యాలగూడ మండలం 46 గ్రామపంచాయతీల్లోని వార్డులవారిగా ముసాయిదా ఓటర్ జాబితాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించామని ఎంపిడిఓ ఏం. శేషగిరిశర్మ తెలిపారు. శుక్రవారం జాబితా, వార్డుల విభజనను ప్రజల కోసం పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో 18, మండల పరిషత్ స్థాయిలో ఈ నెల19 సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 14 నుండి 21వరకు శాసనసభ నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల ఓటర్ జాబితాను వార్డు వారీగా విభజనపై అభ్యంతరాల స్వీకరణ, ఈ నెల 26న జిల్లా పంచాయతీ అధికారిచే అభ్యంతరాలపై పరిశీలన పరిష్కారం, ఈ నెల 28న తుది ఓటర్ జాబితా, వార్డుల విభజన జిల్లా పంచాయతీ అధికారిచే ప్రచురణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ ఉన్నారు.



# నిండా మునిగాం..

# ఆదుకోండి సారూ

**హుజూర్‌నగర్, –నవభూమి:** ‘అయ్యా రెండు పంటలకు నీళ్లలేక ఇబ్బందులు పడ్డాం, ఈ సీజన్‌లో నీళ్లొచ్చాయని సంతోషంతో సాగు చేశాం, ఇంతలోనే భారీ వర్షాలకు అన్నిపంటలు నీటమునిగాయి, మీరే ఆదుకోవాలి’ అంటూ హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలో వరద నష్టం అంచనాకు గురువారం వచ్చిన కేంద్ర బృందాన్ని రైతులు వేడుకున్నారు. గ్రామంలో వరద తాకిడితో దెబ్బతిన్న పొలాలను, గండిపడిన చెరువును కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతులు వారితో తమ బాధలను మొరపెట్టుకున్నారు. లక్షల వెచ్చించి సాగు చేశామని, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, గోపాలపురం ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. నల్లచెరువు కట్ట తెగి పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, తొలగించాలంటే ఎకరానికి రూ.50వేలుకు పైగానే ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.నష్టాన్ని గుర్తించాం, ప్రభుత్వాలకు నివేదిస్తాం రైతులు వర్షాలకు పెద్దమొత్తంలో నష్టపోయిన విషయాన్ని గుర్తించామని కేంద్ర బృంద సభ్యులు తెలిపారు. ఏరైతుకు ఎంతనష్టం జరిగింది అనే వివరాలు కూడా సేకరిస్తున్నామని, పూర్తి నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేస్తామన్నారు. నల్లచెరువు కట్ట బలహీనంగా ఉండడంతో కట్ట తెగిందన్నారు. వరదతో బూరుగడ్డ– గోపాలపురం మధ్య రోడ్డు తెగిందన్నారు. పంట నష్టం సమాచారాన్ని తెలుసుకొని అంచనా వేస్తున్నామన్నారు. పొలాలలో ఇసుక మేటలను గమనించామన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించినట్లు తెలిపారు. రైతాంగానికి అన్ని విధాల మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఫొటో ఎగ్జిబిషన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వరద నష్టంపై ఆర్డీవో కార్యాలయంలో ఫొటో ఎగ్జిబిషనను ఏర్పాటు చేశారు. దెబ్బతిన్న ఇల్లు, పొలాలు, రోడ్లు, చెరువులకు సంబంధించిన ఫొటోలను ఆర్డీవో శ్రీనివాసులు కేంద్ర బృందానికి చూపిస్తూ నష్టం వివరాలను వివరించారు. కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు రాకేషమీనా, నియలకన్నన్, డాక్టర్ శశివర్ధన్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖాధికారి రామకృష్ణ, రవీందర్‌నాయక్, డీఈ వెంకటకృష్ణయ్య, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ అధికారులు రమేష్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, అనిల్‌కుమార్, తహసీల్దార్ నాగేందర్ పాల్గొన్నారు.పారిశుధ్యంపై చర్యలేవీ? కోదాడ రూరల్:భారీవరదలు, వర్షాలు తగ్గి వారం రోజులైనా ప్రభావిత గ్రామాల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా చేపట్టలేదని వరద నష్టం అంచనా కోసం వచ్చిన కేంద్ర బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. అనంతగిరి మండలం గోండ్రియాల, కోదాడ మం డలం తొగర్రాయి గ్రామాల్లో బృందం పర్యటించింది. వరదలతో నష్టాన్ని కల్నల్ కేపీసింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ముంపునకు గురైన ఇళ్లు, వరదలో మునిగి ఇసుకమేటలు వేసిన పొలాలను, దెబ్బతిన్న విద్యుత స్తంభాలను పరిశీలించారు. జరిగిన నష్టాన్ని కలెక్టర్ తేసజ్ నందలాల్ పవార్ వారికి వివరించారు. ఇతర వివరాలను కలెక్టర్‌ను బృందం అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతీ ఇంట్లో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారీ చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పార్వతమ్మ, గౌరారపు రవికి చెందిన కూలిన ఇళ్లను కేంద్ర బృందం పరిశీలించి ప్రభుత్వం సహాయం అందిందా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, రైతులు తమ సమస్యలను కేంద్ర బృందానికి తెలిపేందుకు ప్రయత్నించగా అధికారులు అడ్డుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, డీఈ వెంకటకృష్ణయ్య, వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఇరిగేషన డీఈ రఘు, తహసీల్దార్లు హిమబిందు, వాజిద్‌అలీ, ఏడీఏ ఎల్లయ్య, ఎంపీడీవో రాంచందర్‌రావు, ఎంపీవో పాండురంగయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం నుంచి అనంతగిరి మండలం గోండ్రియాలకు వచ్చిన కేంద్ర బృందానికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వాగతం పలికారు. వారిని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి పొలాలు, ఇళ్లను చూపించారు.కూచిపూడి బాధితుల నిరసన కేంద్రబృందం తమ గ్రామానికి రాకపోవడంపై కూచిపూడి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఉదయం బృందం గ్రామంలో పర్యటిస్తుందని చెప్పడంతో బాధితులు గంటలకొద్దీ నిరీక్షించారు. తీరా బృందం రావడంలేదని తెలిసి నిరాశచెందారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా సమయాభావంతోనే కేంద్ర బృందం సందర్శించ లేదన్నారు.భరోసా ఇవ్వని కేంద్ర బృందం పర్యటన కేంద్ర బృందం పర్యటనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొక్కుబడిగానే పర్యటించిందే తప్ప బాధితులకు అండగా ఉంటామని, ఆదుకుంటామని చెప్పిన దాఖలాలు లేవంటున్నారు. ప్రతీ గ్రామంలో 20నిమిషాలకు మించి ఎక్కువసేపు పరిశీలించలేదని బాధితులు తెలిపారు. కలెక్టర్‌ను అడిగారే తప్ప తమను అడగలేదన్నారు. గోండ్రియాలలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని రైతులు తెలిపారు.



## బేతవోలు పీఏసీఎస్ సీఈవో, క్యాషియర్ తొలగింపు

**చిలుకూరు, –నవభూమి:** మండలంలోని బేతవోలు ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు వ్యవసాయ రుణాల మంజూరులో జరిగిన అవకతవకలపై పీఏసీఎస్ సీఈవో, క్యాషియర్‌ను తొలగిస్తూ పాలకవర్గం తీర్మానం చేసింది. సహకార సంఘంలో అవకతవకలపై కోదాడ కోఆపరేటివ్ బ్యాంక్ అధికారులు మంగళవారం ప్రాథమిక విచారణ నిర్వహించారు. 2021లో రైతుల రుణాల మంజూరు రికార్డులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ షరీఫ్, షేక్ బాషామియా, షేక్ రుక్మొద్దీన్‌తో పాటు పోలేనిగూడెం గ్రామానికి చెందిన తోనం నరేష్ తదితర రైతుల పేర్లతో అధికారులు రుణాలు స్వాహా చేసినట్టు తేలిచింది. అయితే పూర్తిస్థాయి విచారణ కోసం రికార్డులు పరిశీలించాల్సి ఉందని అధికారులు తెలిపారు. అయితే దీనికి బాధ్యులైన సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార బ్యాంకు చైర్మన్, అధికారులు బేతవోలు సహకార సంఘ చైర్మన్‌ను ఆదేశించారు. దీంతో పాలకవర్గ అత్యవసర సమావేశం నిర్వహించి, అవినీతికి పాల్పడిన సీఈవో పాషా, 2021లో క్యాషియర్‌గా పనిచేసిన వాజిద్ అలీని విధుల నుంచి తొలగిస్తూ తీర్మానం చేశారు. సంఘ కార్యకలాపాల నిర్వహణ కోసం ఇన్‌చార్జీగా సీఈవోగా బత్తిన కన్నయ్య, క్యాషియర్‌గా నజీర్‌ను నియమించారు. అవినీతికి పాల్పడిన ఉద్యోగులపై చట్టపరంగా చర్యలు తీసుకుని, డబ్బు రికవరీ చేస్తామని సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు తాళ్లూరి ప్రసాద్, బజ్జూరి సత్యనారాయణరెడ్డి, మద్ది సుదర్శన్‌రెడ్డి, అనంతు ప్రమీల, సోక్లా, మరియమ్మ, దొంగరి గోపాల సత్యనారాయణ పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి








**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** ఈనెల 28 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాదు లు కోరారు. శుక్రవారం న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గత అదాలత్ లో హుజూర్ నగర్, సూర్యపేట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన స్థానం లభించే విధంగా కృషి చేసినందుకు న్యాయవాదులకు, పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు అదే వరవడి ని 28 న జరగబోతున్న అదాలత్ లో కూడా న్యాయవాదులు, పోలీసులు చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నాగేశ్ రాథోడ్, కుక్కడపు సైదులు, హుజూర్ నగర్, కోదాడ రూరల్ సిఐలు, హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు ఎస్సైలు, మహిళ ఎక్సైజ్ ఎస్సై, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి ఎస్ఎఫ్ఐ నివాళి

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 13:–** మిర్యాలగూడ డివిజన్ జకమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు సీతారామ్ ఏచూరికి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ముడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అనీ కొనియాడారు.ఏచూరి మరణం విద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు.అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాలి అని అన్నారు. ఆయన పోరాటపటిమను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ విద్యార్థులకు సూచించారు. జవహర్ లాల్ నెహ్రు విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ లో గోల్డ్ మెడల్ సంపాదించి అమర్త్యసేన్ శిష్యుడిగా అంచెలు అంచెలుగా ఎదిగి ఈ దేశానికి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడుగా ఎదిగారని అతని మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రేమ్ పాల్గొన్నారు.



# దుర్వాసన భరించలేం.. ఇంటికి వెళ్లిపోతున్నాం




**దేవరకొండ, –నవభూమి:** పాఠశాల పక్కనే కోళ్లఫారం ఉండటంతో దుర్వాసన భరించలేక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటిబాట పట్టారు. గురువారం నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పెంచికల్‌పహాడ్‌లో ఈ సంఘటన జరిగింది. పెంచికల్‌పహాడ్ ఆదర్శ గురుకుల పాఠశాలలో ఆరు నుంచి 12 తరగతులు ఉండగా, 540మంది బాలురు, బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. 100మంది వరకు విద్యార్థినులు ఆదర్శ పాఠశాలలోని హాస్టల్‌లో ఉంటుండగా, మిగిలిన విద్యార్థులు రోజువారీగా ఇంటికి వెళ్లి వస్తుంటారు. పాఠశాల పక్కనే కోళ్లఫారం ఏర్పాటు చేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని కొద్దిరోజుల క్రితం ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం ప్రార్థన అనంతరం విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఇంటిబాట పట్టారు. ప్రిన్సిపాల్ నచ్చచెప్పినప్పటికి విద్యార్థులు వినకుండా తల్లిదండ్రులకు ఫోనచేసి గ్రామాలకు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫఐ, ఏబీవీపీ విద్యార్థి సంఘాలు ఆదర్శ పాఠశాల ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం దేవరకొండ ఎంఈవో మాతృనాయక్‌కు, ఇంచార్జ్ ఎంపీడీవో నీలిమాకు విద్యార్థి సంఘాల నేతలు వలమాల గోపిచంద్, వెంకటేశ్వర్లు పిర్యాదు చేశారు. కోళ్లఫారంను అక్కడి నుం చి తొలగించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కుంటలో పడి కాడెద్లు మృతి



**గుండాల, –నవభూమి:** యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నీటి కుంటలో పడి గురువారం సాయంత్రం రెండు కాడెద్లు మృతి చెందాయి. గ్రామానికి చెందిన చేగూరి పాండు తన చెలకలోని పత్తి చేనులో గుంటుక తోలి తిరిగి సాయంత్రం బావి వద్దకు అరకతో వెళుతుండగా పానాది బాటలో గుర్తు తెలియని వాహనం ఎదురు కావడంతో ఎడ్లు బెదిరి కుంట వైపు పరిగెత్తాయి. నీటికుంటలో పడ్డాయి. ఆ కుంట నిండా నీళ్లు ఉండడం, ఎద్దుల మెడలపై కాడి, గుంటుక కట్టి ఉండడంతో బయటికి రాలేక, నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందాయి. రైతు పాండు చాలా సేపు అయ్యాక గమనించడంతో అప్పటికే మృత్యువాతపడ్డాయి. ఏఎసఐ శ్రీనివాస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థుల సహకారంతో ఎక్స్‌కవేటర్ సాయంతో ఎడ్లను కుంటలోంచి బయటకు తీశారు. సుమారు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు పాండు కోరాడు.

## ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

**సూర్యాపేట(కలెక్టరేట్), –నవభూమి:** ప్రశాంత వాతావరణంలో వినాయక శోభాయాత్ర జరిగేలా అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వినాయక శోభాయాత్ర ఏర్పాట్లపై వివిధశాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో, మండలాల్లో నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అపశ్రుతులు జరుగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమ పర్యవేక్షణకు అధికారులకు విధులు కేటాయించామని, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది విడతల వారీగా 24 గంటల విధులు నిర్వహించాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో క్రేన్స ఏర్పాటు, ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటు చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# దేశం గొప్ప మేధావిని కోల్పోయింది



**భువనగిరి టౌన/ చౌటుప్పల్ టౌన, సెప్టెంబరు 12:** సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతితో దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరిలో నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. సీతారాం ఏచూరి మృతి వామపక్ష వాదులను శోక సముద్రంలో ముంచిందన్నారు. ఆయన ఆశయాల సాధనకు సీపీఎం కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. ఏచూరి బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు భట్టు రాంచంద్రయ్య, ఏశాల అశోక్, కల్లూరి మల్లేశం, మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రాజు పాల్గొన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై సీతారాం ఏచూరి చిత్రపటానికి జహంగీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం నాయకులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, ఎండీ.పాషా, బండారు నర్సింహ, జి.లక్ష్మణ్, గోశిక కరుణాకర్, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, బత్తుల దాసు, ఎండీ.ఖయ్యూమ్, తడక మోహన, బోయ యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## పదవుల కోలాహలం

**నల్గొండ –నవభూమి:** కొత్త అధ్యక్షుడి నియామకంతో.. త్వరలోనే ఇక నియమిత పదవుల భర్తీ (నామినేటేడ్ పోస్టులు) ఉండనుందనే సమాచారంతో అధికార కాంగ్రెస్ పార్టీలో సందడి నెలకొంది.అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయని, అవకాశం రాని ఉమ్మడి జిల్లాలోని కొందరు నాయకులను పలు కార్పొరేషన్లకు ఛైర్మన్‌లుగా నియమించాలని పార్టీ నిర్ణయించింది. ఆ మేరకు ఉమ్మడి జిల్లాలో పటేల్ రమేశ్‌రెడ్డి, ముత్తినేని వీరయ్య, బండ్రు శోభరాణిలకు పదవులు వరించాయి. రాష్ట్ర డెయిరీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన గుత్తా అమిత్‌రెడ్డి ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు.ఏళ్లుగా పార్టీనే నమ్ముకొని గత పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా.. క్యాడర్‌ను కాపాడుకున్న కొంత మంది నేతలు ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతున్నా తమకు ఇంకా పదవులు రాలేదని అసంతృప్తితో ఉన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సైతం పదవుల పందేరం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు.నియమిత పదవులతో పాటూ మంత్రివర్గ విస్తరణ సైతం ఉంటుందనే అంచనాతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌ల్లో ఎవరికో ఒకరికి ఈ దఫా అమాత్యయోగం ఉంటుందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే కోదాడ ఎమ్మెల్యేగా ఉన్న పద్మావతికి శాసనసభ అంచనాల కమిటీ ఛైర్‌పర్సన్ పదవీ దక్కింది. ప్రస్తుతం ఉన్న జిల్లా అధ్యక్షులను మార్చి కొత్త వారికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలిసింది.రిజర్వేషన్ ప్రక్రియలో ఛైర్మన్ పదవి తిరిగి జనరల్‌కు కేటాయిస్తే తిప్పర్తి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పాశం రాంరెడ్డి సైతం ఈ పదవిని ఆశిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన ఆ హామీతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన అనుచరులు వెల్లడిస్తున్నారు. సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న చెవిటి వెంకన్న స్థానంలో కొత్త వారికి అవకాశం ఉంటుందని సమాచారం. యాదాద్రి జిల్లాలోనూ డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి తిరిగి మరోసారి అధ్యక్ష పదవీ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొలి పదవిని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌కు ఇస్తామని మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. దీంతో ఆయన రాష్ట్ర పదవి, లేదంటే రానున్న స్థానిక ఎన్నికల్లో నల్గొండ జడ్పీ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలకు ఖమ్మం వెళ్తూ మరోసారి ఈ హామీని ముఖ్యమంత్రికి గుర్తు చేసినట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు.అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వేర్వేరు పార్టీలకు చెందిన కొంత మంది నాయకులు రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్ల కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆ ప్రాంతంలో అప్పటికే కాంగ్రెస్‌లో ఉన్న నాయకులతో పోటీ ఎదురవుతోంది. ఒకట్రెండు రోజుల్లో నామినేటేడ్ పోస్టుల భర్తీపై స్పష్టత వస్తుందని, ఈ నెలాఖరుకు పదవుల పందేరం ముగుస్తుందని అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే 'ఈనాడు'తో అభిప్రాయపడ్డారు.

